# బాలలహక్కులను పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత :జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 11:**ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలోబాలకార్మిక వ్యవస్థనిర్మూలనకు జిల్లాకార్మిక మహిళా సంక్షేమ శాఖలు సంయుక్తఆధ్వర్యంలో బుధవారం పోస్టర్ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పిల్లల బాల్యాన్ని, హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. పిల్లలు ఆట పాటలతో విద్యను అభ్యసించేలా చేయడం ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లాను బాలకార్మికరహిత జిల్లాగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు. తల్లిదండ్రులుసమాజంలో బాలకార్మికత్వానికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని, చట్టాలను కఠినంగా అమలు చేయడమే కాకుండా, మానవీయ దృక్పథంతో స్పందించాలని, పాఠశాలలకు దూరంగా పిల్లలు ఎవరూ ఉండరాదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు, యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలనికోరారు. ఈకార్యక్రమంలోభాగంగా బాలకార్మికులపై అవగాహనకొరకు ర్యాలీలు చేపట్టాలని, అధికారులతో చర్చా వేదికలు ఏర్పాటుచేయాలని, బాలకార్మికుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ ,జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి కుమారస్వామి,జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న ,బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లాబాలల పరిరక్షణ అధికారి రవికాంత్,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవి కుమార్, స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.


## భూ సమస్యల శాశ్విత పరిష్కార లక్ష్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులు



**కోదాడ జూన్ 11(నవభూమి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యల శాశ్విత పరిష్కారం అవుతాయని కోదాడ తాసిల్దార్ వాజిద్ అలీ తొగర్రాయి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు భూ భారతి చట్టంలో ప్రభుత్వం అనేక వెసులుబాటు కల్పించిందని అన్నారు. భూమి సమస్యలు ఆర్డిఓ, తాసిల్దార్ సమక్షంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతుల సమస్యలను దరఖాస్తుల రూపంలో గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కచ్చితంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు ఇచ్చిన తర్వాత రిసిప్ట్ తీసుకోవాల్సిందిగా వారు కోరారు. రెవెన్యూ సదస్సులో రైతుల వద్ద నుండి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రాజేష్ , జగదీష్ , శశిధర్ ,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వేనేపల్లి నరసింహారావు, మాజీ సర్పంచ్ కన్నెబోయిన వెంకయ్య, వసంతరావు ,పిఏసిఎస్ డైరెక్టర్ గుండపునేని ప్రభాకర్ రావు, మాజీ డైరెక్టర్ గాయం శ్రీనివాస్ రెడ్డి, ఎం ఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము ,డీలర్ నాగేశ్వరరావు, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు వెంటనే ఇవ్వాలి

### సబ్ కలెక్టర్ అమిత్‌ను కోరిన బిసి కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 12:-** మిర్యాలగూడ జర్నలిస్టులకు సత్వరంగా ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి పట్టాలివ్వాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్‌ను తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ కోరారు. బుధవారం మిర్యాలగూడ వచ్చిన ఆయనను జర్నలిస్టులు స్థానిక ఎన్ఎస్పి అతిథి గృహంలో కలసి ఘనంగా సన్మానించారు. ఇళ్ల స్థలాల పట్టాల గురించి విలేఖరులను ప్రశ్నించగా పట్టాలిచ్చే ప్రక్రియపై రెవిన్యూ శాఖ అధికారులు ఇంకా కసరత్తులు చేస్తున్నారని ఇంకా కొలిక్కి రాలేదని వివరించారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు ఫోన్ చేసి సత్వరం పట్టాల పంపిణీ చేపట్టాలని కోరారు. అదేవిధంగా తన లేఖను సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు ఆయన పిఎ జర్నలిస్టులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, ఎండి.అస్లామ్, జి.వెంకన్న, గుండా మహేష్, నాగేందర్, ఎలుగుబల్లి వెంకట్, నాగరాజు, వేణురెడ్డిలున్నారు.

## విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం

### వేసవి సెలవులలో విద్యార్థులకు సామర్థ్యం పెంచే శిక్షణ

### డిఎస్పి రాజశేఖరరాజు





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 11:-** విద్యార్థులు విద్య పట్ల శ్రద్ధ చూపాలని విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి, ఏదైనా సాధించవచ్చని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖరరాజు అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ లోటస్ స్కూల్ లో నెల రోజులు విద్యార్థులకు వివిధ అంశాలపై మదీనా చారిటబుల్ ట్రస్టు నిర్వహించిన ఉచిత వేసవి శిబిరం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ప్రకటించగానే కొంతమంది ప్రయాణాలు, విలాసాలకు సమయం వెచ్చించి గడుపుతారన్నారు. అలా కాకుండా వేసవి సెలవుల్లో వివిధ అంశాలపై ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. శిబిరంలో నెల రోజులు గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, చేతి రాత, సీసీం, జావా పైథాన్ అంశాలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. తొలుత విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, హ్యాండ్ డిక్షనరీలు, ఎగ్జామ్ ప్యాడ్లను డిఎస్పి రాజశేఖర్రాజు అందజేశారు. మే 10 నుండి జూన్ 10 వరకు ఉచిత శిక్షణ అందించామని ట్రస్టు వ్యవస్థాపకులు చైర్మన్ ముఫ్తీ ఉమర్ అఖిల్ ఖాస్మీ తెలిపారు. కార్యక్రమంలో లోటస్ ది స్కూలు చైర్మన్ వరప్రసాద్, సమ్మర్ క్యాంపు డైరెక్టర్ ఎజాజ్ హష్మీ, గణిత బోధకులు ఎండీ.హఫీజ్, జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, ఎండి.అస్లామ్, ఎండి.రఫియుద్దీన్, టీచర్లు ఫౌజియా, లూసిడా, నాజియా, లు పాల్గొన్నారు.

## జిల్లాలో సాగు, తాగునీటి సరఫరా వివరాలు

# వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**సిరిసిల్ల జూన్ 11 నవభూమి బ్యూరో :**వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నీటిపారుదల ప్రాజెక్టులను క్షేత్ర స్థాయిలో టెక్నికల్ టీం తో కలిసి తనిఖీ చేసిన కేంద్ర బృందం అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ టెక్నికల్ టీమ్‌ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్ర అధికారులతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.మన జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను రెండు రోజుల గ్రౌండ్ ఇన్స్పెక్షన్ పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ , టెక్నికల్ టీం లకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాత ప్రాజెక్టుల చివరి ఆయకట్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు.ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 85 శాతం ఆయకట్టు సృష్టించడం జరిగిందని అన్నారు. 333 కిలో మీటర్ల డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మించాల్సి ఉండగా 280 కిలో మీటర్ల పనులు పూర్తి చేశామని అన్నారు.2008 రేట్ల ప్రకారం కాంట్రాక్టు ఉన్నందున పనులు చేపట్టెందుకు గుత్తేదార్లు ఆసక్తి చూపడం లేదని అన్నారు. పెండింగ్ ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ పూర్తి చేసేందుకు, పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఎస్సారెస్పీ ప్రాజెక్టు తర్వాత జిల్లాలో రెండవ పంట కూడా వరి అధికంగా పండుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నందున రైతుకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని అన్నారు.డిసెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్టు చివరి ఆయకట్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, భూ సేకరణ, పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ప్యాకేజీ 9 క్రింద మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి టన్నెల్ , లిఫ్ట్ ద్వారా మలక్ పేట్ రిజర్వాయర్ నింపుతామని, వీటి కాల్వల క్రింద ఎల్లారెడిపేట, మరో 2 మండలాల సాగు నీరు అందుతుందని, ఇక్కడ పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు.సమావేశం పిదప జిల్లా కలెక్టర్, కేంద్ర అధికారుల బృందంతో కలిసి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, నీటి పారుదల ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.అనంతరం మిషన్ భగీరథ అధికారులతో జిల్లాలోని ముస్తాబాద్ మండలం కొండాపూర్, మోర్రాయిపల్లి గ్రామాలలో నీటి ట్యాంకులు, గ్రిడ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విధానాన్ని క్లుప్తంగా వారికి వివరించారు. నీటి సరఫరా వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలను పత్రిక రంగానికి పెడతారా?

◆ సిపిఐ జిల్లా కార్యదర్శి, సీ.హెచ్.రాజారెడ్డి






**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 10 :**ఏపీ ప్రభుత్వం రాజకీయాలను రంగానికి ముడిపెడుతూ సీనియర్ పాత్రి కేయులు కొమ్మినేని శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా ప్రజల పక్షాన నిలబడుతున్న సాక్షి మీడియాపై దాడులు చేయించడం సహించరానిదని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి ధ్వజమెత్తారు.సాక్షి మీడియా సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాస్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడానికి నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రం ఆర్టీసీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టు సంఘాల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరన తెలిపారు. బీజేపీ, వామపక్ష, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతుతెలిపారు. నల్లబ్యాడ్జీలతో జంక్షన్‌లో ర్యాలీ నిర్వహించి ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.అనంతరం సీహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ సాక్షి టీవీ డిబేట్‌లో పాల్గొనే వ్యక్తులు అనేక అభిప్రాయాలను వ్యక్తం చేస్తారన్నారు.వ్యక్తిగత అభిప్రాయాలను డిబేట్ నిర్వహిస్తున్నసీనియర్‌పాత్రికేయులు శ్రీనివాస్‌పై రుద్దడం సమంజసం కాదన్నారు. డిబేట్‌లో మాట్లాడిన వ్యక్తికి,సాక్షికి ఎటువంటి సంబంధం లేదని టీవీ, పేపర్‌లో ప్రకటించినా చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసులతో జర్నలిస్టులకు సంకెళ్లు వేయాలని చూస్తుందన్నారని. సాక్షి పత్రికపై కక్షను తీర్చుకునేందుకు బాబు సర్కారు విష పూరితపాలనసాగిస్తోందన్నారు.జర్నలిస్టులు, కార్మికులు, ప్రజల పక్షాన గొంతెత్తి నిలదీస్తు న్న శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేస్తూ వెంటనే బాబు క్షమాపణ చెప్పాలన్నారు. రాయకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదనే సంగతి బాబు గుర్తుంచు కోవాలన్నారు. చంద్రబాబు తనగోతి తానే తవ్వుకుంటున్నారుసీనియర్ జర్నలిస్టు కన్నా పర్శరాములు మాట్లాడుతూ,జర్నలిస్టులను వేధిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనగోతి తానే తవ్వుకుంటున్నారని అన్నారు ఏపీలో ప్రభుత్వ తీరు బాగోలేదన్నారు. రాజకీయ ఉద్దండుడిగా చెప్పుకునే బాబు, ప్రజల పక్షాన నిలబడ్డ జర్నలిస్టులను అక్రమ అరెస్టులుచేయించడం ఏంటన్నారు. ఒకసారి జైలుకు వెళ్లిన అనుభవంతోనైనా బాబు తన పంథాను మార్చుకోక పోవడం విడ్డేరమన్నారు. జర్నలిస్టుతో పెట్టుకున్న ఏనాయకుడు కూడా కాలగర్భంలో కలిసి పోయాడన్నారు. ఈసత్యాన్ని చంద్రబాబు నాయుడు గ్రహించాలన్నారు. కొమ్మినేని జర్నలిస్టు లోకానికి మార్గదర్శకులు టీయూడబ్ల్యుజేఏ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వె%శీ%కటస్వామి మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొన్న సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి,నేడు సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాస్‌రావును అక్రమంగా అరెస్టులు చేస్తూ పత్రికా రంగంపై గొడ్డలి పెట్టుగా మారిందని టీయూడబ్ల్యుజేఏ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ధ్వజమెత్తారు. అరెస్టు చేసే సమయంలో అరెస్ట్ వారెంట్ తప్పని సరని, కేవలం ఎఫ్ఐఆర్‌తో అదుపులోకి తీసుకోవడం ఏంటన్నారు. కొమ్మినేని సాక్షి సంస్థకే కాకుండా,జర్నలిస్టులోకానికిమార్గదర్శకులని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియోజక వర్గాలపై విశ్లేణచేసి ఆబుక్కులను జర్నలిస్టు లోకానికి అందించిన గొప్పమేధావిఅన్నారు. అలాంటి వ్యక్తిని చూడకుండా అరెస్ట్ చేయ డానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొమ్మినేనిని భేషరతుగా విడుదల చేసి, క్షమాపన చెప్పని పక్షంలో మండలస్థాయి నుంచి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఏపీలో చంద్రబాబు సర్కారుకు రోజులు దగ్గర పడ్డాయని బీజేపీ జిల్లాఅధ్యక్షులు సౌడ రమేష్‌హెచ్చరించారు. జర్నలిస్టులను మద్దతు పలికిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ఫరిఢ విల్లాలంటే పత్రికల పాత్ర కీలక మన్నారు. పత్రికలపై దాడులు చేస్తున్నారంటే, ప్రజా స్వామ్యం చేసినట్టుగా భావించాలన్నారు. పాలకులు జర్నలిస్టుల ప్రాథమికహక్కులను కాలరాస్తున్నార న్నారు. పత్రికల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హె చ్చరించారు. సీనియర్ జర్న లిస్టు కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఐజేయూ డబ్ల్యుజేఏ జిల్ల అధ్యక్షులు మల్లారెడ్డి, టీయూడబ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి జాల.రమేష్, హింజె మాధవరావు, సురిగిల బిక్షపతి, కొత్తపల్లి కిరణ్ కుమార్, భాస్కర్, కన్నారపు శివశంకర్,గూడూరు కరుణాకర్, కిషోర్,కేమిడి ఉపేందర్,చౌదర్‌పల్లి ఉపేందర్, బండి శ్రీనివాస్‌రెడ్డి, రాణాప్రతాప్, గణేష్, శ్రీనివాస్, మంగ శంకర్, సుప్రీం, యూ సుఫ్, వినయ్,ఎ జాజొద్దీన్,ఉదయ్‌కిరణ్,మోహన్, బాబా,వెంకన్న,రాజు,అశీష్,బీజేపీనాయ కులు దేవరాయ ఎల్లయ్య, పెద్దోజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి మా పేరిట చేయించండి

◆ కబ్జాలో ఉన్నప్పటికీ రికార్డులో ఎక్కకపోవడం విచారకరం ◆ తాతల ఆస్తులు వారసులకే చెందే విధంగా చర్యలు తీసుకోండి ◆ బాధితులు రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు





**మోమిన్ పెట్-(నవభూమి ప్రతినిధి):**మాభూమి మా పేర చేయించాలని, కబ్జాలో మేమే ఉన్నప్పటికీ రికార్డులో లేకపోవడం విచారకరమని, తాతల నాటి ఆస్తులు వారసులకే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని మోమిన్ పెట్ మండలంలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన పట్లోళ్ల బసప్ప, రాజు, పట్లోళ్ల హనుమంతు లు గురువారం ప్లకాడు లతొ నిరసన తెలుపుతుండగా రెవెన్యూ సదస్సుకు వచ్చిన తహసిల్దార్ రవీందర్ కల్పించుకొని మీ సమస్య ఏమిటో రాతపూర్వకంగా తమకు సమాచారాన్ని ఇవ్వాలని చెప్పడంతో వారు శాంతించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల బసప్ప వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దుర్గం చెరువు గ్రామంలో ఉన్న 216 సర్వే నంబర్లో 2.20 గుంటలు, 208 సర్వే నంబర్ లో 1.10 గుంటల భూమిని మా పేరా చేయించాలని తహసిల్దారును కోరారు. వారసత్వంగా మా తాతగారైన కోటప్ప పేరు మీద ఉన్న భూమి మా నాన్న అయినా పట్లోళ్ల రాజప్ప పేరు మీదికి రాకుండానే చన్ బసప్ప పేరు మీదికి ఎలా వచ్చిందో వివరించాలని వారు డిమాండ్ చేశారు. మేము చాలా రోజుల నుండి కబ్జాలో ఉన్నామని మాభూమి మా పేరు మీద వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దారును వేడుకున్నారు. దీనితో తహసిల్దార్ కల్పించుకొని రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్లయితే రెవిన్యూ సిబ్బంది ద్వారా పంచనామ నిర్వహించి మీకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు 36 వచ్చాయని తాసిల్దార్ రవీందర్ తెలిపారు ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్ సరిత మహేష్ గౌడ్ రాజు సునీత అలవేలు పంచాయతీ కార్యదర్శి అనిత, వివిధ పార్టీల నాయకులు సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటిలో 29వ ర్యాంకుతో మెరిసిన మిర్యాలగూడ విద్యార్థి సాయిఠాగూర్

### అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 11:-** మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు బాణవత్ స్కైలాబ్‌కుమారుడు బాణవత్ సాయి ఠాగూర్ఐఐటి ఓపెన్ క్యాటగిరీలో ఆల్ ఇండియా 29వ ర్యాంక్ సాధించిన సందర్భంగా బుధవారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ విద్యార్థి ఇంటికి వెళ్లి వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సాయి ఠాకూర్ సాధించిన ఘనత మిర్యాలగూడకు గర్వకారణమని ఎంతో మంది యువతకు ఆదర్శమని అన్నారు.అతని వెన్నంటు ఉండి నడిపించిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఇంకా ఉన్నత స్థానాలకు చేరాలని వారికి ప్రభుత్వం, తమ నుంచి ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## 6వ తరగతి నుంచి 12వ తరగతి వారికోసం ఐఐటి నీట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం



**సరూర్‌నగర్-నవభూమి:**డాక్టర్ శ్రీమతి పద్మజా రెడ్డి ఐఐటీ నీట్ కోచింగ్ లో సాధించిన అత్యుత్తమ ఫలితాలను దృష్టిలో పెట్టుకొని సరూర్ నగర్ హుడా కాంప్లెక్స్ లో ఉన్నటువంటి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బిల్డింగ్ లో ఆరవ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు ఐఐటి నీట్ శిక్షణ తరగతులను ఈ సంవత్సరం ప్రారంభించనున్నారు. మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఒక ఉన్నతమైన లక్ష్యంతో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ప్రతి విద్యార్థిలో అద్భుతమైన ప్రతిభా సామర్థ్యాలు ఉంటాయి. వాటిని బయటికి తీసే విధానాన్ని బట్టి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చు ఇంటర్మీడియట్ పూర్తి అయిన తర్వాత ఒకసారిగా వారికి ఐఐటి నీట్ వంటి కోచింగ్లు అందించి వాటిలో విజయం సాధించాలని చూస్తున్నప్పుడు వారికి అది ఒక సమస్యగా మారుతుంది. విద్యార్థుల చదువుతోపాటు ఆరో తరగతి నుంచి ఐఐటి నీట్ కి సంబంధించినటువంటి బేసిక్ అంశాలతో ముందుకు తీసుకెళు తున్నప్పుడు ఇంటర్మీడియట్ తర్వాత వారు ఉన్నతమైనటువంటి ఫలితాలు సాధించగలుగుతారు దీనిని దృష్టిలో పెట్టుకొని శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

## డాక్టర్ కడారి మాధవి చంద్రశేఖర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు




**సరూర్‌నగర్-నవభూమి:**లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ అధినేత డైరెక్టర్ డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ మాధవి రెడ్డి ఈ ప్రత్యేక ధన్యవాదాలు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ఆశయంతో ఏర్పాటు చేసినటువంటి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ గత 25 సంవత్సరాలుగా కొన్ని వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతున్నది వారి యొక్క ఆశయ సంకల్పంతో కలిసి ముందుకు ప్రయాణం చేయాలని అటువంటి భావన కలిగి హైదరాబాదు నందు కోచింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతున్నది ఒక వ్యక్తి ఉన్నత స్థాయిలో ముందుకెళ్తున్నప్పుడు తోడుగా ఉండి ఆశయ సాధన కోసం సహకరించిన వారిలో డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి మాధవి రెడ్డి చూపించిన సహాయం మార్గదర్శకం చాలా గొప్పది అందుకే వాడితో కలిసి ఒక లక్ష్యం వైపు ప్రయాణం చేయడం జరుగుతున్నది.

## పెంచిన ఆర్టీసీ బస్సు పాస్‌ల చార్జీలను వెంటనే తగ్గించాలి

**సిరిసిల్ల జూన్ 11నవభూమి బ్యూరో :**డిపో ఎదుట ధర్నా రవి గౌడ్ తో పాటు పలువురి అరెస్ట్ విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం బస్ పాస్ చార్జీలను పెంచి పేద విద్యార్థులను చదువు లకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఉన్న బస్ పాస్ చార్జీలపై 20% అదనంగా పెంచి దోచుకోవాలనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తల్లులకు ఉచితమని పిల్లల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడమేమిటని ప్రశ్నించారు. పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని, లేకుంటే కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన కంచర్ల రవి గౌడ్ విద్యార్థులకు సామాన్య ప్రజలకు పెనుబారం అవుతుందని ఆవేద వ్యక్తం చేశారు బస్సు పాసులను పెంచి పేద విద్యార్థులకు చదువులు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి విద్యార్థుల దొరికారా అని ప్రశ్నించారు ఇప్పటికైనా వెంటనే పెంచిన బస్సు పాసుల చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేసిన కంచర్ల రవి గౌడ్.ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్ వద్లూరి సాయికుమార్ అనిల్ గౌడ్ కాసాల శ్రీనివాస్ ఎండి అజ్జు ఎస్.కె అప్రోచ్ కృష్ణ అర్జున్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కట్టని రుణం.. వేలానికి పొలం..



**గండీడ్-నవభూమి:**రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మాత్రం తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నది. ముఖ్యంగా పీఏసీసీఎస్‌లో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వాటిని చెల్లించకపోవడం తో వారి భూములను వేలం వేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి పీఏసీసీఎస్ కార్యాలయంతోపాటు గండీడ్, మహ్మదాబాద్ తాసిల్దార్ కార్యాలయాల వద్ద వేలం వేసే భూములకు సంబంధించిన వివరాలను నోటీసు బోర్డుపై అంటించడమే వీరి ప్రజా పాలనకు నిలువుటద్దం పడుతున్నది.వివరాల్లోకి వెళితే గండీడ్, మహ్మదాబాద్‌కు చెందిన రైతులు సహకార సంఘంతోపాటు కోఆపరేటీవ్ బ్యాంకులలో వివిధ అవసరాల నిమిత్తం స్థిరాస్థి తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు. రుణాలు సకాలంలో చెల్లించనందున వారిపై డిక్రీ పొంది, ఈపీ ఫైల్ తయారు చేసి బకాయిపడ్డ రైతుల స్థిరాస్థి సంఘానికి తాకట్టు పెట్టబడంతో వారి భూములను వేలం వేయడానికి సిద్ధం అయ్యింది. ఉమ్మడి మం డలంలో 14మంది రైతుల ఆస్తులు జప్తు చేయడానికి సిద్ధం కాగా సోమవారం ఆరుగురు రైతుల లిస్టును అధికారులు నోటీసు బోర్డుపై అంటించారు.అందులో మ హ్మదాబాద్ మండలం నుంచి బాలవర్ధన్‌రెడ్డి (వెంకటిరెడ్డిపల్లి), మణిబాయి (తువ్వగడ్డతండా), రఘుకుమార్, శివమ్మ (దేశాయిపల్లి) గండీడ్ మండలం నుంచి మహేశ్వర్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి (రుసుంపల్లి), మన్యానాయక్ (పగిడ్యాల్) గ్రామాల రైతులు భూములు వేలం వేస్తున్నట్లు సహకార సొసైటీ సిబ్బంది బహిరంగంగా నోటీసు బోర్డులపై అతికించారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద, ఆక్యుప్రెషర్‌పై అవగాహన తరగతులు



**మహబూబాబాద్ టౌన్, జూన్ 11, నవభూమి ప్రతినిధి:** కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఆయుర్వేదం మరియు ఆక్యుప్రెషర్ వైద్య విధానాలపై ఉచిత అవగాహన తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఆయుర్వేద విజ్ఞానంలో నిపుణుడైన అలవాల శ్రీధర్ గారి మార్గనిర్దేశనలో ఏర్పాటు చేశారు.సభకు అధ్యక్షత వహించిన ఎన్. వెంకట్ రెడ్డి గారి సమక్షంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ యాంత్రిక జీవితంలో అలోపతి, హోమియోపతి తో పాటు, ఆయుర్వేదం, ఆక్యుప్రెషర్ వంటి ప్రకృతి ఆధారిత వైద్య విధానాలు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకు సహాయకారి. సైడ్ ఎఫెక్టుల్లేని ఆయుర్వేద వైద్యం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు.అలవాల శ్రీధర్ మాట్లాడుతూ, శరీరంలోని అంతర్గత అవయవాలపై ప్రభావం చూపే అనారోగ్య సమస్యలకు ఆయుర్వేదం ద్వారా పరిష్కార మార్గాలు లభిస్తాయి. ఆయుర్వేద ఔషధాలు సహజసిద్ధంగా ఉండటం వల్ల దీర్ఘకాలిక ప్రభావాన్ని కలిగించకుండా ఆరోగ్యాన్ని కాపాడగలవని వివరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు మైస నాగయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, దేవేందర్ రెడ్డి, గూడూరు నాగేశ్వరరావు, మధుసూదన్ రావు, శ్రీనివాస్ రెడ్డి, బద్రునాయక్, రాము, శ్రీనివాస్, బిక్షం, కిషన్, వెంకటేశ్వర్లు, డోలి జగదీష్, సంధ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషనలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్




**సిరిసిల్ల జూన్ 11 నవభూమి బ్యూరో :**ఇట్టి కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ శ్రీమతి పి నీరజ గారు, ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక జైస్వాల్ గారు,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రవీణ్ గారు,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సృజనా గారు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మిస్ గడ్డం మేఘన గారు, రాజన్న సిరిసిల్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాదులు మరియు జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది మొత్తం 180 మందికి పైగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై బీపీ టెస్ట్ షుగర్ టెస్ట్ బ్లడ్ టెస్ట్ ఈసీజీ మరియు హార్ట్ కు సంబంధించిన 2%ఎ% ఈకో పరీక్షలు మెడికవర్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఎండి డాక్టర్ జనరల్ ఫిజీషియన్ మరియు సర్జన్ ఆధ్వర్యంలో ఇట్టి పరీక్షలు నిర్వహించి ఈ క్యాంపు విజయవంతం చేయడమైనది.

## అనుమతిలేని మెరిడియన్ పాఠశాల సీజ్

**టీజీవీపీ,బీఎస్ఎఫ్,టీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు ఉన్నతాధికారులకు వినతి**



**హనుమకొండ-నవభూమి :**హనుమకొండ నగరంలోని రాం నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి మెరిడియన్ పాఠశాలను డీఈవో ఎంఈఓ సీజ్ చేశారు. విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గత కొన్ని సంవత్సరాలుగా మెరిడియన్ పాఠశాల చలామణి అవుతుందని టీజీవిపి, బిఎస్ఎఫ్, టిఎస్, ఎఫ్ఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు మంగళవారం నాడు పాఠశాలపై ఫిర్యాదు చేయగా డీఈవో వాసంతి వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించి ఎంఈఓ నెహ్రూ నాయక్ కు ఆదేశాలు జారీ చేయగా వెంటనే మెరిడియన్ పాఠశాలను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు మేధావులు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదివించే ముందు సరైన పాఠశాలను ఎన్నుకోవాలని అనుమతి లేని పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయకూడదని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై భారీగా భారం మోపుతున్నారని అన్నారు. అలాంటి పాఠశాలపై ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్ బీ ఎస్ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజేందర్,టీ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్,ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాంబా రాజు టీ ఎస్ ఎఫ్ సిటీ ప్రెసిడెంట్ నాగారం మణీ తేజ తదితరులు పాల్గొన్నారు



### బీసీ వసతి గృహాల సంక్షేమ అధికారులకు

# ప్రత్యేక శుభాకాంక్షలు

- ◆ విద్యార్థుల ప్రవేశాలపై ప్రత్యేక దృష్టితోస్వాగతం పలకాలి ◆ వసతి గృహ ఆవరణలో పరిశుభ్రతనుపాటించాలి
- ◆ ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాలి ◆ బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి.రవీందర్





**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 11:**జిల్లాలోని బీసీ వసతి గృహాల సంక్షేమ అధికారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతున్నదని బీసీ.వెల్ఫేర్‌జిల్లా అధికారి బి.రవీందర్ తెలిపారు బుధవారం సంక్షేమ అధికారులతో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథులుగాపాల్గొని మాట్లాడారు.సెలవులు పూర్తి కావడంతో తిరిగివిద్యనభ్యసించడానికిపలువసతి గృహాల్లోకి విచ్చేస్తున్న విద్యార్థులకు ఘనస్వాగతం పలకాలన్నారు వారికి ఎలాంటిఇబ్బందులకు గురి కాకుండా కంటికి రెప్పలాకాపాడు కోవాలన్నారు.వారిని అల్లారు ముద్దుగాప్రేమతో చూసుకోవాలని అన్నారు.వసతి గృహ పరిసర ఆవరణలో పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు. అక్కడ మురికి కాలువలు నిల్వ లేకుండా దోమలు ఈగలు ప్రబలకుండా,అంటూ వ్యాధులకుగురి కాకుండా పరిశుభ్రతను పాటించాలని అన్నారు.వసతి గృహ విద్యార్థులకు ఒక జత యూనిఫామ్స్, నోట్ పుస్తకాలను అంద జేయాలని కోరారు.ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా విద్యార్థుల కోసం ప్రత్యేక ఫస్ట్ ఎయిడ్స్ కిట్లనువసతిగృహఅధికారులకు పంపిణీ చేయడం జరిగిందని అధికారి రవీందర్ తెలిపారు.విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలన్నారు. జిల్లాల్లో16వసతి గృహాలు ఉండగా ఇంతకు ముందు కేవలం7గురు సంక్షేమవసతి అధికారులు మాత్రమేఉన్నారని తెలిపారు. ఇప్పుడుమరో నూతన నలుగురువసతి గృహఅధికారులుగా విధులను స్వీకరిస్తున్న సందర్భంగా నిరాజ (దేవర్పుల) అనుషా(కొడకడ్ల)కొండల్ (స్టేషన్ఘనపూర్ బి.వసతి గృహం)మహేష్ యశ్వంత్ పూర్ జనగామ కళాశాల వసతి గృహం)వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు.తిరిగి వసతి గృహాలు ప్రారంభించబోతున్నందుకు పేరు పేరున వసతి గృహ అధికారులకు స్వీట్లను పంపిణీ చేస్తూ శుభాకాంక్షలుతెలిపారు.అదేవిధంగా గ్రేడ్2గా విధులు నిర్వహించిన మహమ్మద్‌మైన్కు గ్రేడ్1గా పదోన్నతి పొందడంపై జిల్లా అధికారి రవీందర్ ప్రత్యేకంగా అభినందించిశుభాకాంక్షలుతెలిపారు. ప్రారంభించబోతున్న వసతి గృహానికి నూతనంగా విచ్చేస్తున్న విద్యారులకు స్వాగతం పలకాలనితెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు వసతి గృహాల్లో సౌకర్యాలపైప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ అధిక మొత్తంలో వసతి గృహాల్లో విద్యనభ్యసించడానికి ఉండే విధంగా శ్రద్ధను కనబరచి ప్రతి ఒక్క వసతిసంక్షేమ అధికారులు ఉండాలని సూచించారు.విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఉత్తమఫలితాలను పొందే విధంగా వసతి అధికారులు ప్రత్యేకచొరవను చూపాలన్నారు. ఈకార్యక్రమంలో బీసీ వసతి గృహ అధికారులు మహమ్మద్ మైన్ ,రాధిక ,మధార్, సృజన,,అనితా,యాకయ్య, పూర్ణ చందర్,కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ కిరణ్,సురేష్ సందీప్, ఆంజ నేయులు,శేఖర్ తదితరులుపాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు ముప్పు

- ◆ కేసముద్రం రహదారి సరిచేయడంలో జాప్యం ఎందుకు?







**మహబూబాబాద్ టౌన్ జూన్ 11, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం రైల్వే స్టేషన్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి కోరుకొండపల్లి క్రాస్ రోడ్ వరకు, గ్రామంలోని ప్రభుత్వ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల మీదుగా సాగే సుమారు 2 కిలోమీటర్ల కి పైగా ప్రధాన రహదారి దయనీయ స్థితిలో ఉంది. విరిగిపోయిన తారుపొర, లోతైన గుంతలు, అసమాన ఉపరితలాలు కలిసి ఈ మార్గాన్ని నిత్య ప్రయాణికులకు విపత్తుగా మార్చాయి. ఈ మార్గాన్ని ప్రతి రోజు వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకైతే ఇదే ప్రధాన మార్గం కావడంతో ప్రతిరోజూ వారు ఈ ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత భయంకరంగా మారుతోంది. రోడ్డంతా బురద మయం కావడంతో ద్విచక్ర వాహనాలు జారిపడటం, బైకులు గుంతల్లో చిక్కుకోవడం, పాదచారులు కాలుజారి పడిపోవడం రోజువారీ సంఘటనలుగా మారిపోయాయి.ఈ రహదారి మరమ్మత్తుల కోసం పలుమార్లు స్థానికులు అధికారులను కోరినా ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విభాగాలు నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో గ్రామస్థులు కళ్లారా ప్రమాదాలను చూస్తూ బతుకుతున్న దుస్థితి ఏర్పడింది. ప్రజలు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కలసి అధికారులను మళ్లీ మళ్లీ విజ్ఞప్తి చేస్తున్న అంశం ఇదే తక్షణమే ఈ రహదారిని పునరుద్ధరించి నాణ్యమైన తారు రోడ్డు వేయాలి. రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చి మళ్లీ వాటి రాకకు నిరోధంగా చర్యలు తీసుకోవాలి. రహదారి వెంట వేగ నియంత్రణ సూచికలు, ప్రమాద హెచ్చరికలు, పాఠశాల జోన్ గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా విద్యార్థుల భద్రత కోసం తగిన సురక్షిత మార్గదర్శకాలు, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలి.ఈ రహదారి కేవలం ఓ గ్రామ మార్గం మాత్రమే కాదు ఇది గ్రామీణ ప్రజలకు జీవనాడి, విద్యార్థులకు భవిష్యత్ మార్గం. ఇలాంటి మార్గాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రజల ఆరోగ్యం, భద్రతకు పెనుముప్పుగా మారుతుందని స్థానికులు ఆవేదనతో తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆర్%డ%బి శాఖ ద్వారా తక్షణ చర్యలు తీసుకుని ఈ రహదారిని అభివృద్ధి చేయాలి. ఈ చర్య ప్రజల జీవన గమనం సురక్షితంగా సాగేందుకు తోడ్పడుతుంది. ప్రజల మనోభావాలకు గౌరవం ఇచ్చినట్టవుతుంది. అధికార యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం నిలబడుతుంది.

### అంగన్వాడీ కేంద్రాలు బలోపేతానికి

# వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం

- ◆ జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి ఫ్లోరెన్స్



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 11:**అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి ఫ్లోరెన్స్ తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోమొత్తం అంగన్వాడీ సెంటర్లు 695ఉండగా అందులో సొంతభవనాలు223 అద్దె 150 భవనాలు, అద్దె లేనిని 291 భవనాలు ఉన్నాయన్నారు.ఈనెల10 నుంచి 17 వరకు 'అమ్మమాట. అంగన్వాడీ బాట' పేరుతో ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం షెడ్యూల్విడుదలచేసిందన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు చేరేలా అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించి అర్హత పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రాలకువచ్చేలాప్రణాళికలురూపొందించా మన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందు బాటులో ఉన్న సౌకర్యాలను వివరిస్తూ సిబ్బంది ఈకార్యక్రమాన్ని కొనసాగించ నున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకోసం కొనసాగుతున్న బడిబాటకార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి అంగన్వాడీ సిబ్బంది అమ్మమాట. అంగన్వాడీ బాట! అంటూ విస్తృత ప్రచారం చేస్తూ విద్యార్థులనమోదు చేపడుతున్నారు.అనితెలిపారు.జిల్లాలోఅంగన్వాడిభవనాలు శిదిలావస్థలో ఏమీ లేకపోవడమేగాక పిల్లల సంఖ్య తక్కువగాఉన్న70ప్రాథమిక పాఠశాలలను విద్యశాఖవారు ఐసిడిఎస్కు ఇవ్వడంకొంత బలంచేకూరిందన్నారు. .అంతే గాక 36అంగన్వాడి సొంత భవనాలకు పెయింటింగు ప్రీస్కూల్ సిలబస్ ప్రకారము చేయడం జరిగిందని ప్రస్తుతం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, మంచినీటి సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు.జూన్10న అంగన్ వాడి కేంద్రాలను అలకరించడంతో పాటు పిల్లలను అంగన్వాడిలో చేర్చేందుకు వచ్చిన తల్లిదండ్రులను కూడా స్వాగతించ నున్నారని.ఫొటోలతో సెల్ఫీ తీసుకోవడానికి ప్రోత్సహించనున్నారన్నారు..అంగన్వాడీ స్థాయి మోనిటరింగ్ సపోర్టింగ్ కమిటీ సభ్యులు వివో స్వయంసహాయకసంఘాలు గ్రామంలోని ఇతర ప్రజాప్రతినిధులతో గ్రామ స్థాయిలో సమావేశం నిర్వహించారన్నారు. 11న బుధవారం 3సంవత్సరాల పిల్లలను గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడడం పిల్లలను ప్రతిరోజు విధిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించే విధంగా చేయడం జరిగిందన్నారు.అంగన్వాడి కేంద్రాలలో ప్రవేశాలు, ప్రీ స్కూల్ సిలబస్, ప్రీస్కూల్ కార్యకలాపాలు ,టైమ్టేబుల్ వర్క్ బుక్స్, పిల్లల కోసం స్టోరీ బుక్స్, ఫీ-స్కూల్ కిట్ మెటీరియల్, స్కూల్ సంసిద్ధత కార్య కలాపాలు,అభివృద్ధి అంచనార్దులు వారి అభివృద్ధిగురించి తల్లిదండ్రులకు తెలియ జేస్తున్నారన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ-స్కూల్ విద్య పూర్తి చేసిన పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లారీ ప్రాథమిక పాఠశాలల్లో 51 పిల్లలను నమోదు చేశారన్నారు.జూన్ 12, 13, 16 తేదీలలో పోషన్ (వాటికాస్) కిచెన్ గార్డెన్ల అభివృద్ధి చేయనున్నారని, ఇంటిఇంటికి రేషన్,వండినఆహారపదార్థాలు అందించ బడుతున్నవని. పోషక పద్ధతులను హైలైట్ చేయనున్నారన్నారు. అధ్యాసమూలాలు ప్రాంతాలను ఏర్పాటు చేయడం, సామగ్రినిఅమర్చడం ,పిల్లలకు స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించనున్నారన్నారు. ఈనెల17న సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నారని,. పిల్లలకు పాఠాలు, టైంటేబుల్, సాంస్కృతిక కార్యక్రమాలు తది తర అంశాలపై అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతున్నారని, స్టడీ మెటీరియల్ పంపిణీచేయ నున్నారన్నారు. అంగన్వాడిలో అందుతున్న సౌకర్యాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలు తెర్చుకున్నతరుణంలో అంగన్వాడి టీచర్లు,సిబ్బంది బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండేలా పౌష్టిక ఆహారంపై ప్రధానదృష్టి పెడుతున్నామని అంగన్వాడి కేంద్రాల అభ్యున్నతికి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలుతీసుకుంటున్నామని జిల్లా సంక్షేమ అధికారిని డి ఫ్లోరెన్స్ తెలిపారు.

## జగదీష్ అన్న సేవలు మరువలేనివి

**బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు రాజమల్ల సుకుమార్**



**మంగపేట,జూన్ 11(నవభూమి):**సాహసమే ఊపిరిగా మరణం ఎదురొచ్చిన వెన్నుచూపని వీరుడిగా తిరుగుబాటే సిద్ధాంతంగా పోరాటమే ప్రాణంగా ములుగు జిల్లా ప్రజల గుండెల్లో అస్తమించే నేతగా కొలువుదీరిన కుసుమ జగదీష్ వర్ధంతి సందర్భంగా మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీష్ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాజమల్ల సుకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఉద్యమ నేత కేసిఆర్ అడుగుజాడల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పడే వరకు కేసీఆర్ గారీ వెన్నంటే ఉండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ఆదేశాలతో ములుగు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించి ములుగు నియోజకవర్గ పార్టీనీ బలోపేతం చేయటంలో విశిష్ట సేవలందించిన జగదీష్ ఆకస్మిక మరణం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నియోజకవర్గం ప్రజలకు తీరనిలోటని వారు ఎక్కడున్నా ములుగు నియోజకవర్గ తొలి జడ్పీ చైర్మన్గా ప్రజల గుండెల్లో చిరకాలం చెరగని ముద్ర వేశారని ఈ సందర్భంగా సుకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రూప భద్రయ్య, సీనియర్ నాయకులు దులగొండ సాంబశివరావు, చిట్టూరి రామకృష్ణ, జక్క రాజేంద్రన్, బొగ్గుల రాంబాబు, చెడిపల్లి రాము, డబ్బులు నాగేశ్వరరావు, కొంబత్తిని బాబురావు, సిద్ధి రామారావు, బిలపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




**మంగపేట,జూన్ 11(నవభూమి):** మంగపేట మండలం మల్లూరు కేంద్రంగా స్థాపించిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నీలాద్రి పేట గ్రామ నివాసి పశువుల కాపరి గాందేర్ల నాగేష్ ఇటీవలే అనారోగ్య కారణంతో నిరుపేద కుటుంబీకుడు మరణించిందని తెలియగానే వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆయిల్ క్యాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందించడం జరిగింది. భరోసాగా నిలుస్తుంది మానవతా విలువలతో ములుగు పరిసర ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఎన్నో కుటుంబాలను పలు విధాలుగా ఆదుకోవడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతల కంటి ఈశ్వర్ చందు నూతల కంటి గౌరీ శేంకర్ పూసల నరసింహారావు చెన్నూరు సాంబయ్య గాంధర్ల నరసింహారావు జాడి రవి జాడి మహేష్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ప్రతి మండలంలోని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలి



**మంగపేట, జూన్ 11(నవభూమి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రం లో బుధవారం మండల గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఇంచార్జి ఎంపెల్లి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా ఇన్చార్జి లు చాతాళ్ళ రమేష్ మాదిగ తడుగుల విజయ్ మాదిగ మాదిగ హాజరై ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను వివరించి ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీ,ఎస్టి,బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను వివరించి జులై 07 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా ఆరోజు జరుగు జెండా ఆవిష్కరణను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించు కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు ములుగు మండల ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ళ సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు ఎల్పి శ్రీను మాదిగ, ఎల్పి సారయ్య మాదిగ ఎల్పి ముత్యాలు మాదిగ ఎల్పి సిద్దు మాదిగ కీసర సుమంత్ మాదిగ ఎల్పి చిన్న శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనులకు శుభారంభం ఏరువాక పౌర్ణమి



**మోమిన్‌పెట్-నవభూమి ప్రతినిధి:**పూర్వకాలంలో రైతులు ఏరు ముందా ఏరువాక పున్నమి ఉందా అని అంటున్నారు వేరేవాక వచ్చిందంటే రైతులు విత్తనాలు వేయడం ప్రారంభిస్తారు అలాగే ఏరువాక పౌర్ణమి రోజున ఎడ్లను కడిగి రంగు రంగులతో అలంకరించి గ్రామంలో ఏరువాక పున్నమి రోజున బండ్లను కట్టి ఊరేగింపు చేస్తారు పాడి పంటలు బాగా పండాలని రైతులు కోరుకుంటారు ఏరువాక పున్నమి వచ్చిందంటే రైతులకు పండగే పండుగ రైతులు ఈ పండుగ రోజున కొత్త వస్త్రాలు ధరించి బండ్లకు అలంకరించి ఎడ్లను కట్టి ఊరేగింపు చేయడంతో ప్రజలను ఆకట్టుకుంటాయి ప్రతి గ్రామములో మోరంగపల్లి, ఎనికే పల్లి, మో మిన్ పేట్, వెల్చల్, దుర్గం చెరువు టేకులపల్లి, అన్ని గ్రామాలలో ఏరువాక పౌర్ణమి ఘనంగా అంగారంగా వైభోగంగా నిర్వహిస్తారు ప్రజలు కేరింతలు కొడుతూ బండ్లపై ఎక్కి పిల్లలు పెద్దలు చాలా ఆనంద ఉత్సాహముతో కాలం గడుపుతారు

## జల్సాల కోసం సొంత ఇంటికే కన్నం

**కరీమబాద్-నవభూమి :** ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడనే సామెత నిజమవుతుందనుకున్నాడే ఏమో.. జల్సాలకు అలవాటు పడి.. బిజినెస్‌కు దోస్తుల దగ్గర చేసిన అప్పులు తీర్చడం కోసం తన ఇంటిలోనే దొంగతనం చేశాడో యువకుడు.. ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన పోలీసులకు అసలు నిజం తెలిసింది. కన్న కొడుకే చోరీ చేశాడనే విషయం తెలియడంతో ఆ తండ్రి ఆవేదన చెందాడు. ఈ మేరకు ఖిలావరంగల్ పడమర కోటలో రెండు రోజుల క్రితం జరిగిన దొంగతనం వివరాలను మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో వరంగల్ ఏసీపీ నందిరాం వెల్లడించారు. పడమరకోటకు చెందిన గుర్రపు రామకృష్ణ కొడుకు జయంత్ హైదరాబాద్‌లో బీబీసీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఈ నెల 8న రామకృష్ణ భార్య, కూతురుతో కలిసి హైదరాబాద్‌లోని బంధువుల ఫంక్షన్‌కు వెళ్లారు. అదే రోజు రాత్రి రాగా ఇంట్లోని సామాన్లు చిందరవందరగా పడి ఉన్నట్లు గమనించి, లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని బంగారు నగలు అపహరణకు గురైనట్లు గుర్తించి మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 10న ఫోర్టు రోడ్డు జంక్షన్‌లో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా గుర్రపు జయంత్ పారిపోయే ప్రయత్నం చేశాడు.



దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ చేసినట్లు అంగీకరించాడు. జయంత్ గర్ల్ ఫ్రెండ్‌తో జల్సాలు చేసేందుకు డబ్బుల అవసరం పడ్డాయి.

## విద్యార్థి నాయకుడికి ఘనసన్మానం



**రామకృష్ణాపూర్-నవభూమి :**జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పూరెళ్ల నితీష్ కుమార్ మంగళవారం నియామయ్యారు.ఈ సందర్భంగా బుధవారం పట్టణంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుస్తకాన్ని అందించి అభినందించారు.గతంలో పిడిఎస్ యూలో జిల్లా కోశాధికారిగా, టీజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా కోకన్వీనర్ గా,ఎన్సిపి పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా విద్యార్థులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని అసోసియేషన్ సభ్యులు ఆయనకు సూచించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ డా రాజలింగు మోతె, సభ్యులు ఎం.డి పాషా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి లాండ్రీ దుకాణం ధ్వంసం



**రామకృష్ణాపూర్-మందమర్రి-నవభూమి :**మంగళవారం రోజున గాలి దుమారానికి లాండ్రీ దుకాణం ధ్వంసం అయిన సంఘటన మందమర్రి పట్టణంలోని స్థానిక మార్కెట్ ఏరియాలో చోటుచేసుకుంది. మందమర్రి బిఆర్ఎస్ కార్యాలయం సమీపంలో రెడ్డి రాజుల లక్ష్మయ్య లాండ్రీ దుకాణం పెట్టుకొని కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి విచిన గాలి దుమారానికి చెట్టు కూలి లాండ్రీ దుకాణం పైన పడిపోవడంతో దుకాణం ధ్వంసం అయింది.ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో ఏలాంటి ప్రాణహాని జరగలేదని దుకాణ యజమాని తెలిపారు. కొన్ని విలువైన బట్టలు లాండ్రికి సంబంధించిన సామాగ్రి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు బుధవారం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.ఈ సంఘటనను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు గంగరాజుల రామచందర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగేపు హనుమంతు, జిల్లా కమిటీ సభ్యులు పెనుగొండ సమ్మయ్య,జంగపల్లి సంపత్, సలవాద్రి, గుడి కందుల సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.


## దళితులపై దాడులను అరికట్టాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేత

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రాధాకృష్ణ



**వీపనగండ్ల, జూన్ 12 నవభూమి:**దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అదేవిధంగా దళితులపై జరుగుతున్న దాడులకు బాధితులు కేసు పెడితే కౌంటర్ కేసులు పెట్టకుండా నిరోధించాలని జిల్లా కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి డి రాధాకృష్ణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, దళితులపై దాడి చేసే నిందితులకు స్టేషన్ బెయిల్ రద్దు చేయాలని అన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీలో కాళ్లు ముగిసి రెండు సంవత్సరాలు అవుతున్న నూతన కమిటీని ఏర్పాటు చేయలేదని వెంటనే నూతన కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు, రాజు శివ వికాసం పథకాలలో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ పద్ధతి పాటించాలని, రాజు యువ వికాసం 11 లో సిబిల్ స్కోర్ నిబంధన లేకుండా పథకాన్ని అమలు చేయాలని అన్నారు.ఇటీవల మదనాపురం చెరువుల్లో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి చనిపోయిన దళిత కుటుంబాలకు నష్టపరిహారం ప్రభుత్వం తక్షణమే అమలు చేసే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకట్రాములు, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాడల్ మార్కెట్ పనులు వేగవంతం కావాలి



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 11:**దయానిలయం వద్ద నిర్మాణమవుతున్న ఇంటిగ్రెటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను వేగవంతం గా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం అదనపుకలెక్టర్ పింకేష్కుమార్తో కలిసి కలెక్టర్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ వాసుల సౌలభ్యం కోసం నిర్మాణం చేపట్టిన మాడల్ మార్కెట్ పనులను నెలరోజుల్లో పూర్తి చేయలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,డిఈ,ఏ.ఈ తదితరులు పాల్గొన్నారు

### దేశానికే రోల్ మాడల్‌గా

# తెలంగాణ రాష్ట్రంగా నిలుస్తుంది

◆ స్టేషన్ ఘనపూర్ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 11:**దేశానికే రోల్ మాడల్ గా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందనీమాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే, కడియం.శ్రీహరి కొని యాడారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు స్వంత ఇంటి కలను సాకారం అవుతుందన్నారు.విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలని తెలిపారు .సన్న బియ్యంపంపిణీ దేశానికేఆదర్శంగాఉన్నదని తెలిపారు.13వేల 500కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 3కోట్ల10లక్షల మందికి ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీచేస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రమని అన్నారు వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు వర్గీకరణకు చట్ట భద్దతను కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా స్పందించి షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్దతకల్పించిన తెలంగాణ రాష్ట్రమనిఆన్నారు. బీసీ కులగణనతో, సామాజిక న్యాయందక్కాలన్నారు.జనాభాప్రాతిపాదిక సంక్షేమ ఫలాలు అందాలని, బీసీలకు42 శాతం రిజర్వేషన్లకుచట్టభద్దత కల్పించాలని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి



పంపించామన్నారు.తెలంగాణ వల్లనే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త కులగణన చేపడుతోందని,కేంద్రానికిసామాజికన్యాయం పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో15మందితోకూడినమంత్రివర్గంలో 4గురుదళితల ున్నారని, వారితో పాటు శాసనసభ స్పీకర్ కూడా దళితుడేనన్నారు10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరే దళిత మంత్రి ఉన్నారని,ఉమ్మడి రాష్ట్రంలో కూడా దళితులకు స్థాయిలో ప్రాధాన్యత దక్కలేదు అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజికన్యాయం సాధ్యమని,తెలంగాణ దేశానికే రోల్మాడల్.అని ప్రధాని బీసీ అయి ఉండి కూడా బిసిలకు ఓరుగబెట్టింది ఏమీ లేదన్నారుఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి బాటలో పిఓ మమత పిల్లలకు, తల్లులకు పూలందించి

# అంగన్వాడిలోకి మమతానురాగాలతో ఆహ్వానం





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 11:-** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత పిల్లలకు పిల్లల తల్లులకు పూలందించి మమతానురాగాలతో అంగన్వాడిలోకి ఆహ్వానించి బిర్యానీ తినిపించి బుధవారం పండుగ వాతావరణంలో గాంధీనగర్ సెక్టార్, పాపోసుల దిబ్బ-3 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను చక్కగా మామిడి తోరణాల, పువ్వులతో అలంకరించబడి,అదేవిధంగా స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని బడిగంట ద్వారా ప్రారంభించి, పిల్లలను పుష్ప గుచ్చాలు అందించి పండుగ వాతావరణంలో సంతోషంగా ఆహ్వానించారు. అదేవిధంగా బడిబాటకు సంబంధించిన స్లోగన్స్ తో అమ్మ మాట- అంగన్వాడీ బాట ర్యాలీ ను నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించారు. అనంతరం పిల్లలు, తల్లిదండ్రులు తదితరులతో సెల్ఫీ ఫోటో దిగి పిల్లలను సంతోషపరచారు. అదేవిధంగా సీడీపీఓ మమత పిల్లలకు ఎగ్ బిర్యానీ



భోజనం పిల్లలకు వడ్డించారు. ఈ విధంగా అందరికీ ప్రీ స్కూల్ పిల్లల యొక్క నమోదు, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలోగాంధీనగర్ సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం మొహ్మద్,బీసీ కవిత, అంగన్వాడీ టీచర్స్ టి.అరుణ, ధనలక్ష్మి, ఉమా రాణి, నాగమణి, నిర్మల, ప్రమీల4.ఆశవర్కర్ రజిత? హెల్పర్ లక్ష్మీ కాంతం, లబ్ధిదారులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 11 :**గురువారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోచంపల్లి ని సందర్శిస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.పురపాలక కేంద్రంలో బుధవారం జిల్లా డిసిపి ఆకాంక్ష యాదవ్ చేనేత జోలి జెడి వెంకటేశ్వర్ రావు తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా టూరిజం పక్కన ఉన్న చేనేత కార్మికుల గృహాలను గవర్నర్ దంపతులు సందర్శించును నేపథ్యంలో వారి ఇంట్లో మీ వసతులను వారు పరిశీలించారు అనంతరం. టూరిజం పార్కులో చేనేత మ్యూజియంలో చేనేత ప్రక్రియకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను వారు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్ పర్యటన నేపథ్యంలో చేనేత కార్మికుల తో ముఖాముఖి సమావేశం కోసం 30 మంది కార్మికుల ఎంపిక చేస్తామని పేరుతో గవర్నర్ చేనేత స్థితిగతులపై వారిని అడిగి తెలుసుకున్నాను తెలుసుకో ఉన్నారని ఆయన తెలిపారు. షెడ్యూల్లో తెలిపిన ప్రకారం 9:30 గంటలకు రాజ్ భవన్ నుండి గవర్నర్ బయలుదేరగా పదిన్నరకు గంటలకు పోచంపల్లి చేరుకుంటారని 10:30 నుండి 11 గంటల వరకు టూరిజం పక్కన ఉన్న చేనేత కార్మికుల సంబంధించి మూడు ఇండ్లను ఆయన సందర్శించనున్నారని తెలిపారు 11 గంటల నుండి 11:15 నిమిషాల వరకు టూరిజం పార్క్ చేనేత మ్యూజియం ఆయన సందర్శించనున్నారు. ఇందులో చేనేతకు సంబంధించిన ఐదు నిమిషాల డాక్యుమెంటరీ గవర్నర్



దంపతులు తిలకించనున్నారని తెలియజేశారు, 11:15 నుండి 11:45 వరకు టూరిజం పార్క్ లోని హాల్లో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల ముఖాముఖి వరకుకార్యక్రమంలో పాల్గొని 11:45 నుండి 12 గంటల వరకు నేతన్న బీమా పథకం పొదుపు పథకానికి సంబంధించిన చెక్కులను అందించి కార్మికులకు అందించనున్నారని తెలిపారు అనంతరం 12 గంటల నుండి పోచంపల్లి నుండి తిరిగి రాజభవన్ వెళ్తారని ఆయన తెలిపారు. కాగా ఈ నేపథ్యంలో డిసిపి ఆకాంక్షాలు, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. వీరితో పాటు చౌనోత్ చేనేత జోలి ఆర్డిడి పద్మ ,ఏడి శ్రీనివాస్, చౌటుప్పల్ ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, హ్యాండ్లూమ్ నేషనల్ మెరిట్ సర్టిఫికెట్ హోల్డర్ తడక రమేష్, కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, తదితరులు ఉన్నారు.

### మురుగు కాల్వ పూడికతీతతో

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ చిత్రపటానికి మహిళల పాలాభిషేకం

**మిర్యాలగూడ నవభూమి జూన్ 11:-** గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని ప్రధాన డ్రైనేజ్ కాలువ శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకొని కాలవ పరిసరాల్లోని స్థానికులు దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతుంటే శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రత్యేక చొరవతో కాలువను శుభ్రం చేయించడంతో స్థానిక మహిళలు ఎమ్మెల్యే బిఎల్ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యని ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిష్కరించారని స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేసారు.



## రైతు భరోసా డబ్బును వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి: సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి



**వీపనగండ్ల-నవభూమి జూన్ 12 :** వీపనగండ్ల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం మండ్ల కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఎంఎస్పి రేట్లు ప్రకటించడం జరిగింది. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పరిగణంలో తీసుకోకుండా ఎమ్మెస్పి రేట్లను ప్రకటించడంతో రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. తక్షణమే స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం ప్రారంభమైనందున తక్షణమే పంటలు పెట్టుబడికై రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు.రుణమాఫీ కానీ రైతులు చాలా మంది ఉన్నారని, వారికి వెంటనే రుణమాఫీ చేసి తక్షణమే కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూరాల,కేఎల్ఐ కింద ఉన్న లింకు కాలువలను మరమ్మతు చేసి నీటి వృధాను అరికట్టాలన్నారు.సింగోటం గోపాల్ దీన్నే లింక్ కెనాల్ ను వెంటనే పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మండ్ల కృష్ణయ్య,మహబూబ్ పాషా,మండల నాయకులు రవి ప్రసాద్,ఖాజా హుస్సేన్,వి కృష్ణయ్య,బాల గౌడ్,నిరంజన్ నాగరాజు,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి: టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ





**వీపనగండ్ల జూన్ 12 నవభూమి :**ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉదృతంగా పోరాటాలు చేయాల్సిన అవసరముందని టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవి ప్రసాద్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణంలో బుధవారం ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానుద్దేశించి వారు మాట్లాడుతూ,, కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు.అనేక సమస్యలు నేటికి పరిష్కారానికి నడుచుకోవడం లేదని విమర్శించారు. ఐదు డిఏలు, పిఆర్సి పెండింగ్లో ఉన్నాయని,దాదాపు పది వేలకోట్లబకాయిలు ఈ కుబేరులో పేరుకు పోయాయని, సిపిఎస్ అంశం ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన బడిబాట కార్యక్రమం తమ సంఘం భుజాన వేసుకొని ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తుందన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి. వెంకటేష్, కే. జ్యోతి, కోశాధికారి టి.తిమ్మప్ప,జిల్లా కమిటీ సభ్యులు బి. అరుణ,జి. మురళి, అయోధ్య రాముడు,అగ్రిప్ప,రియాజ్,చెన్నకేశవులు,పి.శ్రీనువాసులు,బాలీశ్వర్, అనసూయ,డి.రాము, మల్లేష్, ప్రవీణ్ ,కురుమన్న,చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 11:**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారం అంగన్వాడి 2 సెంటర్లో అమ్మ మాట, అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి విద్యార్థులతో కలిసి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ నూతనంగా అంగన్వాడీలో ప్రవేశపెట్టిన గుడ్డుబిర్యాని విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరికీ ప్రభుత్వం పోషకాహారంతో పాటు ప్రీస్కూల్ ఇంగ్లీష్ మీడియాని ఏర్పాటు చేయడంతో పాటు వివిధ విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి మేధాశక్తిని పెంచే విధంగా శారీరకంగా మానసికంగా దృఢపరిచేందుకు అంగన్వాడిని ఎంతో బలోపేతం చేసిందని ఆమె తెలిపారు ఈ అవకాశాలని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు అంగన్వాడీ టీచర్ శోభా తదితరులు ఉన్నారు.



# చినుకు జాడ కోసం ఎదురుచూపులు



జనగామ-నవభూమిదాదాపు నెల రోజుల నుంచి సాగు పనులు మొదలయ్యాయి.

దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేసుకున్న రైతులు నారు సిద్ధం చేసుకున్నారు. జనగామ జిల్లాలో వానాకాలంలో వరి 2.15 లక్షలు, పత్తి 1.25 లక్షలు.. అన్ని పంటలు కలిపి 3.40 లక్షల ఎకరాల వరకు సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. నర్మెట, పాలకుర్తి, లింగాలఘనపురం, దేవరుప్పుల, రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్, కొడకండ్ల, పాలకుర్తితో పాటు జనగామ ప్రాంతంలోని పలు గ్రామాల్లో సుమారు 40వేల ఎకరాలకు పైగా పత్తి గింజలు విత్తుకున్నారు.గత నెల 24వ తేదీ వరకు అడపాదడపా వర్షాలు కురవడంతో 10 నుంచి 15వేల ఎకరాల్లో వరి నాట్లు కూడా వేశారు. ప్రస్తుతం భూగర్భ జలాలు 10 మీటర్ల లోతుకు పడిపోగా, 80శాతం మేర బోర్లు వట్టిపోయాయి. బోరు బావుల ద్వారా సాగు నీరు అందించలేని పరిస్థితుల్లో రైతులు ఆధారపడ్డారు. గత నెల 25 నుంచి వాన జాడ లేకపోవడంతో నారు మళ్లు, నాట్లు వేసిన పొలాలు, పత్తి విత్తనాలు ఎండిపోయి పరిస్థితి వచ్చింది. దీంతో రైతులు పెట్టుబడులు నష్టపోయే అవకాశం ఉంది. రోహిణి కార్తె ముగిసి మృగశిర కార్తె మొదలైనప్పటికీ వరుణుడు ముఖం చాటేయడంతో సీజన్ పరిస్థితిపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా కొందరు అప్పులు చేసి బోర్లను మళ్లీ వేయిస్తుండగా, మరికొందరు కొత్తగా వేయిస్తున్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి,వేం నరేందర్ రెడ్డిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి





**పాలకుర్తి నవభూమి జూన్ 11:**హైదరాబాద్: టీపీసీసీ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా పదవి లభించడంతోపాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలుతెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కసీఎం సలహాదారు వేం. నరేందర్ రెడ్డిని బుధవారం వారి నివాసాలలో ప్రత్యేకంగా కలిసి ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..నా నిబద్ధతకు ఇది గుర్తింపు అని,ఈ బాధ్యతను నిస్వార్థంగా నెరవేర్చుతాను అని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ పదవిని కలిగిన ఆనందాన్ని కార్యకర్తలందరితో పంచుకుంటూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేస్తామని తెలిపారు.

## ముక్తాపూర్‌లో ఆంధ్ర కింగ్ తాలూకా షూటింగ్ సందడి






**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 11:**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో బుధవారం రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోహిన్ గా నటిస్తున్న మైత్రి మూవీస్ పతాకంపై నిర్మిస్తున్న (శెట్టి, పోలిశెట్టి) ఫేం మహేష్ బాబు పి దర్శకుడు నిర్మిస్తున్న ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా షూటింగ్ సందడి నెలకొంది. ఈ సందర్భంగా బుధవారం ముక్కాపూర్ లోని బ్రిడ్జి సమీపంలోని పొలాలలో కన్నడ క్యారెక్టర్ ఆర్టిస్ట్ ,హీరో ఉపేంద్ర మరో ఆర్టిస్ట్ రాజీవ్ కనకాల తో కలిసి ఎద్దుల బండి పై రైతు మాదిరిగా నిలబడి నినాదాలు ఇస్తున్న సన్నివేశాన్ని దర్శకుడుచిత్రీకరణ చేశారు. ఈ చిత్రానికి ప్రొడ్యూసర్లు నవీన్ ఎర్రనేని, రవి ఎలమంచి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ హరి తుమ్మల, మ్యూజిక్ డైరెక్టర్ వివేక్, మార్విన్, డిఓపి సిద్ధార్థ నూనె, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, తో పాటు టెక్నికల్ టీం ప్రొడక్షన్ కంట్రోలర్ ఉమా శంకర్ రాజు మేనేజర్స్ నరేష్ జగదీష్ తదితరులు ఉన్నారు. కాగా షూటింగ్ సందడి మొదలైన నేపథ్యంలో గ్రామ పరిసరాలు ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో షూటింగ్ చూడ్డానికి తరలివచ్చారు.

## టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన హనుమాండ్ల యశశ్విని ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి నవభూమి జూన్ 11 :**హైదరాబాద్: పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పదవి లభించిన సందర్భంలోటీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ని హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, తనకు అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కూడా పాల్గొని అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ..పార్టీ పట్ల నిబద్ధతకు ఇది గుర్తింపు, బాధ్యతగా భావించి ప్రతి ఒక్క కార్యకర్తను మద్దతుగా నడిపించేందుకు కృషి చేస్తాను అని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.పాలకుర్తి నుంచి రాష్ట్ర స్థాయికి వెళ్ళిన ఈ పదవి, మహిళా నేతలకు ప్రేరణగా నిలుస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.



### గిరిజన గురుకుల బాలుర పాఠశాల

# భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

◆ టిఆర్జిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు రవినాయక్, శంకర్ నాయక్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 11:-** దామరచర్ల గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు డి.రవినాయక్, కొర్ర శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన గురుకుల పాఠశాల భవనం నిర్మాణ పనులను తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా టిఆర్జిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్ మాట్లాడుతూ దామరచర్ల మండలంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల (బాలల) దామరచర్లకు సంబంధించిన శాశ్వత భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికి కేవలం 10శాతం పనులు కూడా పూర్తి కాలేదు. పాఠశాల విద్యార్థులు దామరచర్లలో నార్కెట్పల్లి - అద్దంకీ హైవే ప్రక్కన కనీసం ప్రహరీ గోడ లేని అద్దె భవనములో వసతులు లేక అనేక ఇబ్బందులు పడి చదువుతున్నారన్నారు. పాఠశాల విద్యార్థులకు కనీసం తరగతి గదులు, డార్మెటరీస్ సరిపడ లేవన్నారు. స్నానపుగదులు, మరుగుదొడ్లు కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా లేవన్నారు. రక్షిత మంచినీరు లేదు. మొత్తంగా విద్యార్థులకు గురుకుల పాఠశాలలో అకడమిక్ వాతావరణం లేదన్నారు. ఇటువంటి సమస్యల వలన గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ప్రభుత్వ సంకల్పం గాడి తప్పే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత అధికారులు, భవన నిర్మాణ గుత్తేదారులతో చర్చించి, వెంటనే భవన నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు మంచి వాతావరణంలో విద్యనభ్యసించేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీనునాయక్ నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనునాయక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, శంకర్ పాల్గొన్నారు.

# రెండింట్లోనూ ఏటికేడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం

**సత్తుపల్లి-నవభూమి:**ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చే సరికెల్లా పాల వాడి దగ్గర నుంచి గ్యాస్ వాడి దాకా ఎవరి బిల్లులు వాళ్లకు కట్టాలని, ఒకటో తారీఖు వస్తుందంటే భయపడే పరిస్థితి ఉందని చెప్పే ఇతివృత్తాన్ని ఎంచుకొని పాతికేళ్ల క్రితం ఈవీవీ సత్యనారాయణ చిత్రీకరించిన 'అమ్మో.. ఒకటో తారీఖు' సినిమా 90'స్ జనరేషన్ వాళ్లకు ఇప్పటికీ గుర్తుండే ఉంటుంది. పేదరికం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు వారి దైనందిన జీవితంలో ఎలాంటి ఇబ్బందులు పడుతుంటారో అనే వృత్తాంతాన్ని ఎల్‌బీ శ్రీరాం ప్రధాన పాత్రధారిగా నటించిన ఆ సినిమా.. కళ్లకు కట్టి చూపించింది. పేదల బతుకులు కూడా ఆ కథకు బాగా కనెక్ట్ అవుతాయి. దీంతో ఆ సినిమాకూ మంచి ఆదరణ లభించింది.అయితే.. అదే విధంగా జూన్ నెలకు కూడా సరిగ్గా అలాంటి ప్రత్యేకతే ఉంటుంది. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉండే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పల్లె ప్రాంతాలే ఎక్కువ. వీటిల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవించే జనాభానే అత్యధికం. ఏరువాక ముగిసినందున ఒకటీ రెండు జల్లులు పడగానే వ్యవసాయ పనులు ముమ్మరమయ్యే కాలం. అదే.. జూన్ మాసం. ఇది రైతులకేగాక విద్యార్థుల తల్లిదండ్రులకూ కీలకమైన మాసం. సుమారు రెండు నెలల వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టాల్సిన సమయం.పెన్నులు, పుస్తకాల నుంచి యూనిఫాం వరకూ సమస్తమూ కొనుగోలు చేయాల్సిన తరుణం. అందుకని ఈ జూన్.. అటు అన్నదాతలకు, ఇటు విద్యార్థుల తల్లిదండ్రులకు ఖర్చులను అమాంతం పెంచే మాసం. అందుకే ఆ సినిమాలో ఈవీవీ చెప్పినట్లుగా ప్రతి నెలా 'అమ్మో.. ఒకటే తారీఖు..' అంటూ దిగ్గున మేల్కొనే పరిస్థితి ఉంటే.. ఏటా జూన్‌లోనూ 'అమ్మో.. జూన్ నెల..' అంటూ హడలిపోయే పరిస్థితి కూడా ఉంటోంది. ఏటా జూన్ నెలలో అటు సాగుదారులకు, ఇటు పిల్లల తల్లిదండ్రులకు పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై ప్రత్యేక కథనం.జూన్ నెల ఆగమించడంతో పిల్లలు బడిబాట, పెద్దలు పొలంబాట పట్టే కాలం ఆసన్నమైంది. దీంతో ఇటు రైతుల్లోనూ, అటు పిల్లల తల్లిదండ్రుల్లోనూ ఖర్చుల గుబులు మొదలైంది. వ్యవసాయానికి పెట్టుబడులు ఎంత అవసరమో.. పిల్లల చదువుకు ఖర్చులూ అంతే అవసరం. అయితే, రెండింటికీ ఒకే నెలలో అధికంగా వెచ్చించాల్సి రావడంతో సాగుదారులు, సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. జూన్ నెల గట్టెక్కేంత వరకూ అష్టకష్టాలను ఎదుర్కొంటుంటారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో మే నెలలోనే రైతుబంధు వచ్చి పంటల పెట్టుబడికి ఎంతో ఆసరాగా ఉండేది. సకాలంలో విత్తనాలు, ఎరువులు తెచ్చుకునేందుకు, ట్రాక్టర్ల కిరాయి డబ్బులు చెల్లించేందుకు ఆర్థికంగా కొంత అక్కరకొచ్చేది. కానీ.. తాము అధికారంలోకి వచ్చి ఇస్తామన్న రైతుభరోసా సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో ఇవ్వకపోవడం, ఒకవేళ ఇచ్చినా కొందరికే ఇస్తుండడం వంటి కారణాలతో అన్నదాతలు కూడా తమ పంటల పెట్టుబడి అవసరాల కోసం అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల వద్ద పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఖర్చులు అమాంతంగా పెరిగిన దరిమిలా పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపాలంటే ఫైనాన్స్ తీసుకోక తప్పని పరిస్థితి.'సాగా'లంటే భారమే..వానకాలం సాగుకు సన్నద్ధమవుతున్న అన్నదాతలకు పెట్టుబడి వ్యయం ఎంతో అవసరం. వ్యవసాయంలో ఎడ్లు, బండ్లు, నాగళ్లు, అరకలు దాదాపుగా కనుమరుగై యాంత్రీకరణ అమాంతంగా పెరిగిన నేపథ్యంలో వ్యవసాయ పెట్టుబడులు పెనుభారమవుతున్నాయి. ఏ పంట వేయాలన్నా ట్రాక్టర్‌తో దున్నించినందుకు ఎకరానికి రూ.20 వేలకు పైగానే ఖర్చవుతున్న పరిస్థితి. ఇక విత్తనాలు, ఎరువులు, కలుపుమందులు, నాట్లు, పంటల కోతల వంటి వాటి ఖర్చులూ గణనీయంగా పెరిగిన దయనీయ స్థితి. అయితే, అన్నదాతలను ఆదుకునేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం వానకాలం, యాసంగి సీజన్లకు కలిపి ఎకరానికి రూ.10 వేలను సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయడంబీ ఎరువులు, విత్తనాల వంటివి సబ్సిడీపై ఇవ్వడం వంటివి అన్నదాతలను ఆర్థికంగా ఎంతగానో ఆదుకునేవి. కాంగ్రెస్ వచ్చాక ఆ పరిస్థితి లేకుండా పోవడంతో కర్షకులు మళ్లీ అధిక వడ్డీలైనా వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది.అప్పులు చేయక తప్పని పరిస్థితి..ఇక జూన్ నెల వచ్చిందంటే అటు సాగుదారులైనా, ఇటు సామాన్యులైనా అప్పులు తెచ్చుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. ద్రవోల్బణం కారణంగా ఈ ఖర్చులు ఏటికేడు గణనీయంగా పెరిగిపోతున్నాయి. అయితే, ఇంతటి అధిక ఖర్చులు ఒకే నెలలో ఒకేసారి రావడంతో రైతులు, పిల్లల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవున్నారు. జూన్ నెల గట్టెక్కడం సవాలుగా ఉందంటూ సామాన్య ప్రజలు నిట్టూరుస్తుండడం గమనార్హం.స్కూల్ ఫీజులూ భారీగానే..విద్యా ద్రవ్యోల్బణమైతే ఆకాశమే హద్దుగా దూసుకెళ్తోంది. చిన్న చిన్న ప్రైవేటు స్కూళ్ల దగ్గర నుంచి పెద్ద పెద్ద కార్పొరేట్ విద్యాసంస్థల వరకూ అన్నింట్లోనూ ఫీజులు భారీగానే ఉన్నాయి. పుస్తకాల కోసం, యూనిఫాం కోసం, రవాణా సౌకర్యం కోసం అంటూ ప్రత్యేకమైన ఫీజులు పెడుతుండడంతో తల్లిదండ్రులందరిదీ కట్టక తప్పని పరిస్థితి. జూన్ 12న స్కూళ్లు తెరిచేలోగా ఖమ్మం జిల్లాలోని సుమారు 90 వేల మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టాల్సిన ఖర్చుల లెక్కలు తీస్తే కళ్లు తిరగకమానవంటే అతిశయోక్తి కాదు. దీంతో పంటల పెట్టుబడి కోసం రైతులు, పిల్లల ఫీజుల కోసం తల్లిదండ్రులు జూన్ నెల మొత్తం ఉరుకులు, పరుగులు పట్టాల్సిన పరిస్థితి.రైతుభరోసా ఇచ్చినా కొంత ఇబ్బంది తప్పుతుంది..జూన్ నెలలో పంటల సాగు కోసం రైతులకు ఖర్చులు విపరీతంగా ఉంటాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి రైతులను కొంత ఆదుకునేది. కానీ.. కాంగ్రెస్ వచ్చాక సకాలంలో రైతుభరోసా ఇచ్చిందీ లేదు. అన్నదాతలను ఆదుకున్నదీ లేదు. దీంతో పంటల పెట్టుబడి కోసం అప్పుల కోసం పరుగులు పెట్టాల్సి వస్తోంది.అప్పులు చేసి చదివించాల్సిన పరిస్థితి..ఉన్నంతలో పిల్లలను కొంచెం ప్రైవేటు పాఠశాలలో చదివించుకుందామనుంటే ఫీజులు మాత్రం హడలెత్తిస్తున్నాయి. ప్రైవేటు చదువంటే మోయలేనంత భారంగా ఉంటోంది. ట్యూషన్ ఫీజుకు, పుస్తకాలకు, యూనిఫాంకు అంటూ ప్రైవేటు స్కూళ్ల బాధ్యులు వేటికవే ప్రత్యేకంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అందుకే జూన్ వచ్చిందంటే భయమేస్తోంది.

# ఆ భూములు అప్పగించాల్సిందే..



**అశ్వారావుపేట-నవభూమి: :** సర్వే నంబర్లు 30, 36, 39లలోని భూములను సర్వే చేసి తిరిగి తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట తహసీల్దార్, అటవీ శాఖ కార్యాలయాల ఎదుట రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరింది. మొదటిరోజు దీక్షలో భాగంగా ఆదివాసీలు తహసీల్దార్, అటవీ శాఖ కార్యాలయం ఎదుట శిబిరంలోనే సోమవారం రాత్రి నిద్రించారు. మంగళవారం కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసనకు దిగారు. ఈ క్రమంలో మధ్యాహ్నం డీఎఫ్‌వో కృష్ణాగౌడ్, ఎఫ్‌డీవో దామోదర్‌రెడ్డి, ఎఫ్‌డీసీ డీఎం గణేశ్, తహసీల్దార్ రామకృష్ణలు దీక్షలో కూర్చున్న ఆదివాసీలతో చర్చలు జరిపారు.పాత పట్టాలతో తమకు సంబంధం లేదని, ధరణి పాస్ పుస్తకాలు ఉంటే చూపించాలని సూచించారు. కోర్టులో కేసు ఉండగా.. ఎలాంటి చర్యలు తీసుకోలేమని అధికారులు చెప్పారు. దీంతో ఆగ్రహించిన ఆదివాసీలు జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివాసీలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న సీఐ నాగరాజు ఘటనా స్థలానికి చేరుకుని గిరిజనులతో చర్చించారు. ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. దీంతో రాస్తారోకో విరమించిన ఆదివాసీలు నేరుగా కలెక్టరేట్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు.సాయంత్రం పాదయాత్రగా బాధిత గిరిజన కుటుంబాలు కొత్తగూడెం కలెక్టరేట్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘం నాయకుడు మడకం నాగేశ్వరరావు మాట్లాడుతూ రామన్నగూడెంలోని సర్వే నెంబర్లు 30, 36,39లలో పూర్వం రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టా భూములను అటవీ శాఖ తమ ఆధీనంలోకి తీసుకున్నదని, తిరిగి తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కొన్నేళ్లుగా ఈ భూముల కోసం పోరాటాలు చేస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, హైకోర్టు, కలెక్టర్, ఐటీడీఏ పీవో, రెవెన్యూ, అటవీ శాఖలు ఉమ్మడి సర్వే చేసి భూ సమస్యను పరిష్కరించాలని సూచించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ భూములైతే 1986, 1994, 1998లో రెవెన్యూ అధికారులు ఫైనల్ పట్టాలు ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు.ఈ భూముల విషయమై ఎప్పుడు అధికారులను కలిసినా 10 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదన్నారు. సమస్యపై ఈ నెల 5న రెవెన్యూ, అటవీ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందించామని, స్పందన లేకపోవడంతో సోమవారం నుంచి నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టినట్లు వివరించారు. భూములు అప్పగించే వరకు దీక్ష విరమించేది లేదని తేల్చిచెప్పారు. ఈ విషయమై ఎఫ్‌డీవో దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీలు చెబుతున్న భూమి అంతా అటవీ శాఖదేనని, పైగా దీనిపై కోర్టులో కేసు ఉన్నదని సమాధానమిచ్చారు. రామన్నగూడేనికి చెందిన ఆదివాసీలు, బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### బడిబాటలో ఉపాధ్యాయులు



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 11:-**కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అడవిదేవులపల్లి మండల కేంద్రం హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, వర్కర్లు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత నోట్ పుస్తకాలు వర్క్ బుక్స్ రెండు జతల యూనిఫాం, ప్రతిరోజు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం, వెనుకబడిన విద్యార్థిని, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. పాఠశాలలో ఉదయం రాగి జావ అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను బడి ఈడు పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ పిల్లలను బడిలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

## గూడూరులో అమ్మ మాట, అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించిన ఐసీడీఎస్ సిబ్బంది

### ఐసీడీఎస్ సూపర్వైజర్ బీ.మల్లీశ్వరి



**పాలకుర్తి నవభూమి జూన్ 11 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ బీ.మల్లీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని,సిబ్బందితో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగా నమోదు చేసుకున్న పిల్లలను అంగన్వాడి కేంద్రం కు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ బీ.మల్లీశ్వరి మాట్లాడుతూ..పిల్లల్ని ప్రైవేటు స్కూల్ కి పంపవద్దని,అంగన్వాడి కేంద్రం కు పంపాలని ప్రైవేటు స్కూల్ కి ధీటు గా ఆట పాట కథ సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానం మంచి అలవాట్లు గురించి నేర్పుతున్నామని తెలిపారు.అనంతరం అంగన్వాడీ పిల్లలకు,తల్లులకు బిర్యానీ చేసి పెట్టారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ పి. ఎలిజబెత్, ఏ జయసుధ,ఆయాలు కొమురమ్మ ,సమ్మక్క ఏఎల్ఎంఎస్సి కమిటీ మెంబెర్స్ తల్లులు,పిల్లలు కిషోర్ బాలికలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలు పునఃప్రారంభం



**మహాముత్తారం జూన్11 నవభూమి:** రాష్ట్రవ్యాప్తంగా నేడు పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. వేసవి సెలవులను ఎంతో ఆనందించిన విద్యార్థులు తిరిగి పుస్తకాలతో కుస్తీ పట్టనున్నారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో విద్యా సంవత్సరం ప్రారంభం అయి ఏప్రిల్ నెలతో ముగుస్తుంది. నేడు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభం అవడంతో ఇకనుండి విద్యార్థులతో పాఠశాలలు కోలహాలంగా కనిపించనున్నాయి. పాఠశాలలో బడిగంట మోగడం ద్వారా గ్రామాలలో సమయపాలన తెలుస్తుంది. ప్రార్థన గీతాల ద్వారా దేశభక్తి పెంపొందుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే పాఠశాలలు గ్రామాలకు నిరంతర జ్ఞానకాంతి దీపాలు.

## అంగన్వాడీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం

**మహాముత్తారం జూన్11 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడి కేంద్రం టీచర్ శ్యామల ఆధ్వర్యంలో సిడిపిఓ రాధిక ఆదేశాలతో గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం సూపర్వైజర్ వీణ, అంగన్వాడీ టీచర్ లింగమల్ల శ్యామల, ఆయా రాజక్క, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

